# ఫిబ్రవరి 2020 కరెంట్ అఫైర్స్

## తెలుగులో

SmartPrep.in

# ఫిబ్రవరి 2020 కరెంట్ అఫైర్స్


| S No | అంశం | పేజీ సంఖ్య |
|---|---|---|
| 1 | అంతర్జాతీయం | 3-3 |
| 2 | జాతీయం | 4-6 |
| 3 | రాష్ట్రీయం | 7-9 |
| 4 | ఆర్థిక రంగం | 10-10 |
| 5 | నియామకాలు | 11-13 |
| 6 | అవార్డులు | 14-15 |
| 7 | వార్తలో వ్యక్తులు | 16-16 |
| 8 | వార్తల్లో ప్రదేశాలు | 17-17 |
| 9 | నివేదికలు & సర్వేలు | 18-18 |
| 10 | క్రీడలు | 19-20 |
| 11 | మరణాలు | 21-22 |
| 12 | సైన్స్ అండ్ టెక్నాలజీ | 23-24 |


SmartPrep.in

# 1.అంతర్జాతీయం

¤ ఆక్సిజన్ పీల్చని అరుదైన జీవి

జంతువర్గానికి చెందిన 'హెన్నెగుయా సాల్మినికొలా' అనే పరాన్న జీవి ఆక్సిజన్‌ను పీల్చకుండానే మనుగడ సాగిస్తున్నట్లు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ విశ్వవిద్యాలయం పరిశోధకులు గుర్తించారు. దాని శరీరంలో ఉండే కణాల సంఖ్య 10 కంటే తక్కువే. సాల్మన్ చేపల్లో ఈ సూక్ష్మ జీవి కనిపిస్తుంటుంది.

¤ మలేషియా ప్రధాని మహతిర్ రాజీనామా

మలేషియా ప్రధాని మహతిర్ మహ్మద్(94) తన పదవికి రాజీనామా చేశారు. ఆయన పార్టీ పర్తి ప్రబూమి బెర్సతు మలేషియా కూడా అధికార కూటమి నుంచి వైదొలిగింది.

¤ 46 వేల ఏళ్ల నాటి పక్షి!

దట్టమైన ఐస్‌లో చెక్కుచెదరకుండా ఉన్న 46 వేల ఏళ్ల నాటి హార్న్‌డ్ లార్క్ అనే పక్షి అవశేషాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఉత్తర ఐరోపా, ఆసియా మధ్య విస్తరించి ఉన్న సైబీరియాలో ఇది కనిపించింది. ఇదే ప్రాంతంలో కుక్కపిల్లను పోలిన జీవి అవశేషం కూడా గతంలో వెలుగు చూసింది. అది 18వేల ఏళ్ల నాటిది. దీనికి 'డోగార్' అని పేరు పెట్టారు. 50వేల సంవత్సరాల నాటి సింహం పిల్ల, వూలీ మామోత్ అవశేషాలు కూడా లభ్యమయ్యాయి.

# ౨.జాతీయం

¤ లక్నో వర్సిటీలో ప్రెగ్నెన్సీ కోర్సు

దేశంలో మొదటిసారిగా లక్నో విశ్వవిద్యాలయం 'గర్భ సంస్కారం' పేరుతో ఈ విద్యా సంవత్సరం నుంచే కొత్త కోర్సును ప్రారంభించనుంది. గర్భం ధరించాక తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, ఎలాంటి దుస్తులు ధరించాలి అనేవి సిలబస్‌లో ఉండనుంది.

¤ అద్దె గర్భాల బిల్లుకు కేబినెట్ ఆమోదం

మహిళలు తమ ఇష్టంతో గర్భాశయాన్ని ఇతరులకు అద్దెకివ్వడానికి రూపొందించిన అద్దె గర్భం నియంత్రణ బిల్లు-౨౦౨౦కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వితంతువులు, విడాకులు పొందిన వారూ ఇతరులకు తమ గర్భాన్ని అద్దెకు ఇవ్వొచ్చని బిల్లు స్పష్టం చేసింది.

బిల్లులోని ముఖ్యాంశాలు

» కేంద్రం, రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాల స్థాయిల్లో జాతీయ సరోగసీ బోర్డుల ఏర్పాటు

» అద్దెకు గర్భాన్ని ఇచ్చే మహిళకు చేసే బీమా మొత్తాన్ని 36 నెలలకు పెంపు.

» మానవ పిండాలు, గామేట్స్ (బీజం) కొనుగోలు, విక్రయాలపై నిషేధం. నైతిక సరోగసికి మాత్రమే అనుమతి. భారతీయ దంపతులు, భారతీయ సంతతి దంపతులు, 35-45 ఏళ్ల వితంతు మహిళ లేదా విడాకులు పొందిన మహిళలకే సరోగసి అనుమతి లభిస్తుంది.

¤ ఏకీకృత రిజిస్ట్రేషన్ కార్డు ప్రారంభించిన తొలి రాష్ట్రం

ఏకీకృత రిజిస్ట్రేషన్ కార్డు(యూనిఫైడ్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్డ్)ను దేశంలో మొదటిసారి మధ్యప్రదేశ్‌లో ప్రవేశపెట్టినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కమల్ నాథ్ తెలిపారు. అలాగే ఉత్తర ప్రదేశ్ తరువాత ఏకీకృత డ్రైవింగ్ లైసెన్స్(యూనిఫైడ్ డ్రైవింగ్ లైసెన్స్)ను ప్రారంభించిన రెండవ రాష్ట్రంగా మధ్యప్రదేశ్ నిలిచింది.

¤ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యాప్

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్ యోజన) పథకానికి సంబంధించిన మొబైల్ యాప్‌ను కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ దిల్లీలో ఆవిష్కరించారు.

» దీని ద్వారా ఖాతాలో నగదు జమ వివరాలు, పేరు, చిరునామా మార్పులతో పాటు హెల్ప్‌లైన్ సేవలను పొందవచ్చని తెలిపారు. సంతృప్తికర స్థాయిలో ఈ పథకం కింద ప్రయోజనం అందుకుంటున్న రాష్ట్రాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానం, తెలంగాణ 23వ స్థానంలో కొనసాగుతున్నాయి.

¤ సుప్రీంకోర్టు ధర్మాసనంపై బ్రిటన్ ప్రధాన న్యాయమూర్తి

బ్రిటన్ సుప్రీంకోర్టు ప్రెసిడెంట్ లార్డ్ రాబర్ట్ జాన్ రీడ్ కాసేపు భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనంపై ఆశీనులయ్యారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎ.బోబ్డే, మరో ఇద్దరు న్యాయమూర్తులతో కలిసి 15 నిమిషాలపాటు ధర్మాసనంపై కూర్చొని కోర్టు వ్యవహారాలను పరిశీలించారు. దిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన లార్డ్ రీడ్ సుప్రీంకోర్టును సందర్శించారు.

¤ రిలయన్స్ రిటైల్‌కు మొదటి స్థానం

ప్రపంచవ్యాప్తంగా రిటైల్ వ్యాపారంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న 50 కంపెనీల జాబితాలో 'రిలయన్స్ రిటైల్' మొదటి స్థానంలో నిలిచింది.

» డెలాయిట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ పవర్స్ ఆఫ్ రిటైలింగ్ 2020 ఇండెక్స్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. మొత్తం 250 కంపెనీలకు.. 2018 ఆర్థిక సంవత్సరంలో వాటి ఆదాయాల ఆధారంగా చేసుకుని ఈ నివేదిక ర్యాంకులు ప్రకటించింది.

» రిలయన్స్ రిటైల్ గతేడాది 94వ స్థానంలో ఉండగా.. ప్రస్తుతం 56వ స్థానాన్ని సాధించింది. వాల్‌మార్ట్ అగ్రస్థానంలో, కాస్ట్‌కో హోల్‌సేల్, అమెజాన్ తరువాత రెండు స్థానాల్లో ఉన్నాయి.

¤ గ్లోబల్ వన్యప్రాణి ఒప్పందం

భారత్‌కు చెందిన పది వన్య జాతుల్లో బట్టమేక పక్షి, ఆసియా ఏనుగు, బెంగాల్ ఫ్లోరికాన్‌లను ప్రపంచ వన్యప్రాణి ఒప్పందంలో చేర్చారు.

» గాంధీనగర్‌లో నిర్వహించిన 'కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ టు ది కన్జర్వేషన్ ఆఫ్ మైగ్రేటరీ స్పీసిస్' సదస్సులో ఈ నిర్ణయం తీసుకున్నారు. చిరుతపులి (జాగ్వార్)ను కూడా ఈ ఒప్పందంలో చేర్చాలని నిర్ణయించారు. ఎకలాజికల్ కనెక్టివిటీ పేరుతో గాంధీనగర్ డిక్లరేషన్ను ఆమోదించారు.

» ఈ సరస్సు ఫిబ్రవరి 17 నుంచి 22 వరకు నారవహించారు. 130 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

¤ విదేశీ కేసులకూ 'వివాద్ సే విశ్వాస్'

'వివాద్ సే విశ్వాస్' పథకం విదేశీ కేసులకూ వర్తిస్తుందని ఆదాయం పన్ను (ఐటీ) శాఖ స్పష్టం చేసింది. పన్ను వివాదాలను పరిష్కరించి.. పన్ను చెల్లింపుదారులుల-స్వీకరణదారులకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పడంలో భాగంగా ఈ పథకాన్ని ఐటీ శాఖ అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం పరిధిలోకి విదేశాల్లోని పన్ను వివాదం కేసులనూ తెస్తున్నట్లు ఐటీ శాఖ వెల్లడించింది. పన్ను, జరిమానా, వడ్డీ, ఫీజు, టీడీఎస్, టీసీఎస్ సంబంధిత వివాదలను ఈ పథకం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపింది.

SmartPrep.in

# 3.రాష్ట్రీయం

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీఎస్ఆర్టీసీకి 'స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు' అవార్డు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 'బెస్ట్ స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు' పురస్కారాన్ని దక్కించుకుంది. స్మార్ట్ సిటీ ఎంపవరింగ్ ఇండియా పురస్కారాల్లో భాగంగా 2019 సంవత్సరానికి గాను 'వాహనాన్ని గుర్తించి ప్రయాణికులకు సమాచారం ఇచ్చే వ్యవస్థ' విభాగంలో ఈ పురస్కారానికి ఎంపికైంది. పోటీల్లో 10 ఆర్టీసీ సంస్థలు పాల్గొన్నాయి.

» ఈ విభాగంలో కేఎస్ఆర్టీసీకి ద్వితీయ స్థానం లభించింది. దిల్లీలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ ఈ అవార్డులను అందించారు.

(తెలంగాణ)

¤ సీజీఎస్టీ చీఫ్ కమిషనర్‌గా మల్లికా ఆర్య

కేంద్ర వస్తుసేవల పన్ను (సీజీఎస్టీ) హైదరాబాద్ జోన్ చీఫ్ కమిషనర్‌గా మల్లికా ఆర్య నియమితులయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్ సీజీఎస్టీ చీఫ్ కమిషనర్ ఇన్‌ఛార్జీగా వ్యవహరిస్తున్న వాసా శేషగిరిరావు స్థానంలో ఆరయాను నియమించారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం సీజీఎస్‌టీ హైదరాబాద్ పరిధిలో ఉంది.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ప్రధాన కమిషనర్‌గా నరేశ్

ఆంధ్రప్రదేశ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ప్రధాన కమిషనర్‌గా నరేశ్ పెనుమాక పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈయన భువనేశ్వర్ జోన్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ టాక్స్ ప్రధాన కమిషనర్‌తో పాటు విశాఖపట్నం జోన్ అదనపు బాధ్యతలు నిరవహించారు. ఆయన 1987 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి.

(ఆంధ్రప్రదేశ్)

¤ ఏపీకార్ల్ సీఈఓగా శ్రీనివాసరావు

ఏపీ కార్ల్(సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చి ఆఫ్ లైవ్‌స్టాక్) ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పశుసంవర్ధక, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు.

(తెలంగాణ)

¤ ఆర్టీఐ కొత్త కమిషనర్ల ప్రమాణం

కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కమిషనర్లు అయిదుగురు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన సమాచార కమిషనర్ రాజా సదారాం ఆర్టీఐ కార్యాలయంలో శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సయ్యద్ ఖలీలుల్లా, మహమ్మద్ అమీర్, శంకర్‌నాయక్‌లతో ప్రమాణం చేయించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత మూడేళ్ల పాటు లేదా 65 ఏళ్లు నిండే వరకు వీరు పదవుల్లో కొనసాగుతారు.

(ఆంధ్రప్రదేశ్)

¤ జగనన్న వసతి దీవెన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని విజయనగరంలో ప్రారంభించారు. విద్యార్థుల వసతి, భోజన ఖర్చుల నిమిత్తం.. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఏడాదికి రూ.20, ఐటీఐ వారికి రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేల చొప్పున ప్రభుత్వం రెండు విడతల్లో డబ్బులను అందించనుంది.

¤ పోషణ్ అభియాన్ అమలులో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్థానం

పిల్లల జీవన చక్రంలోని తొలి వెయ్యిరోజుల్లో వారికి సంపూర్ణ పౌష్టికాహారం అందించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 'పోషణ్ అభియాన్' కార్యక్రమం నిర్వహణలో 2016-18కాలానికి ఆంధ్రప్రదేశ్.. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది.

» పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల్లో పౌష్టికాహార లోపం కనిపించకుండా చూడటానికి కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సమీకృత శిశు అభివృద్ధి పథకం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలుచేసిన పెద్ద రాష్ట్రాల జాబితాలో ఏపీ తొలిస్థానంలో నిలవగా, చిన్న రాష్ట్రాల్లో మిజోరాం ఈ గౌరవాన్ని దక్కించుకొంది.

(తెలంగాణ)

¤ ములుకనూరు సహకార గ్రామీణ బ్యాంకుకు జాతీయ అవార్డు

వరంగల్ అర్బన్ జిల్లా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘానికి 'అవుట్‌లుక్ వ్యవసాయ కాన్‌క్లేవ్, స్వరాజ్ అవార్డు 2020' అవార్డు దక్కింది. దిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ చేతుల మీదుగా సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

¤ ఈఎస్ఐసీకి రెండు అవార్డులు

సనత్ నగర్ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సురెన్స్ కార్పొరేషన్(ఈఎస్ఐసీ) ఆసుపత్రి కళాశాలకు బెస్ట్ మెడికల్ కాలేజీ, బెస్ట్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ అవార్డులు అభించాయి. దిల్లీలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ చేతుల మీదుగా ఈఎస్ఐసీ డీన్ ప్రొఫెసర్ ఎం.శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

SmartPrep.in

# 4.ఆర్థిక రంగం

¤ భారత  జీడీపీ వృద్ధి 4.7 శాతం

2019 అక్టోబరు-డిసెంబరు (మూడో త్రైమాసికం)లో భారత దేశ స్థూల జాతీయోత్పత్తి 4.7 శాతంగా నమోదైంది. ఇది ఏడేళ్ల కనిష్ఠ స్థాయి.  2018-19 ఇదేకాలంలో దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో వృద్ధి 5.6 శాతంగా ఉందని జాతీయ గణాంకాల సంస్థ (ఎన్ఎస్ఓ)వెల్లడించింది.

» 2019 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు జీడీపీలో వృద్ధి 6.3 శాతం నుంచి 5.1 శాతానికి తగ్గింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో వృద్ధి 6.3 శాతంగా ఉంది.

» ప్రస్తుత ధరల వద్ద 2019-20 సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.1,34,432 ఉన్నట్టు అంచనా. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలం (రూ.1,26,521)తో పోల్చితే వృద్ధి 6.3 శాతంగా ఉంది.

విత్త లోటు 128.5 శాతం

జనవరి చివరి నాటికి బడ్జెట్ లక్ష్యంలో దేశ విత్త లోటు 128.5 శాతానికి చేరుకుందని కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) వెల్లడించింది. 2018-19 ఇదే కాలంలో విత్త లోటు 121.5 శాతంగా ఉంది. రాబడి, వ్యయాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విత్త లోటుగా చెబుతారు. ప్రస్తుతం ఇది రూ.9,85,472 కోట్లుగా ఉంది. 2020 మార్చి 31

నాటికి విత్త లోటును రూ.7,66,846 కోట్లకు పరిమితం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. 2019-20 సంవత్సర ద్రవ్య లోటు లక్ష్యాన్ని ఇటీవలి బడ్జెట్లో  3.3 శాతం నుంచి 3.8 శాతానికి పెంచారు. ఏప్రిల్-జనవరిలో రాబడి వసూళ్లు రూ.12.5 లక్షల కోట్లుగా ఉంది. ఇక జనవరి చివరి నాటికి మొత్తం వ్యయాలు రూ.22.68 లక్షల కోట్లుగా ఉన్నాయి.

¤ భారత జీడీపీ 4.9 శాతమే

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో భారత జీడీపీ వృద్ధి రేటు 4.9 శాతం ఉంటుందని జాతీయ అనువర్తిత ఆర్థిక పరిశోధనా మండలి (ఎన్సీఈఏఆర్) తెలిపింది.

» జాతీయ గణాంకాల సంస్థ (ఎన్ఎస్ఓ), ఆర్బీఐ అంచనా వేసిన 5 శాతం కంటే ఇది తక్కువ. అయితే వచ్చే ఆర్థిక సంవత్సరం (2020-21) మాత్రం భారత జీడీపీ వృద్ధి రేటు 5.6 శాతం వరకు ఉంటుందని అంచనా వేసింది.

# 5.నియామకాలు

¤ లెఫ్టినెంట్ జనరల్‌గా మాధురి

సైనికాధికారి డాక్టర్ మాధురి కనిత్కర్ లెఫ్టినెంట్ జనరల్‌గా పదోన్నతి పొందారు. భారత సైన్యంలో ఈ ఘనత సాధించిన మూడో మహిళగా, తొలి మహిళా శిశువైద్యురాలిగా రికార్డు సాధించారు.

» ఆమె త్రివిధ దళాల అధిపతి (సీడీఎస్) ప్రధాన కార్యాలయంలో పనిచేయనున్నారు. పుణెలోని రక్షణ దళ వైద్య కళాశాల అధిపతిగా పనిచేసిన డాక్టర్ కనిత్కర్‌కు సైన్యంలో 37 ఏళ్లు పనిచేసిన అనుభవం ఉంది.

» ఆమె భర్త రాజీవ్ కూడా లెఫ్టినెంట్ జనరల్‌గా సైన్యంలో సేవలు అందిస్తున్నారు.

¤ ఎన్జీటీ జ్యుడీషియల్ సభ్యులుగా నలుగురి నియామకం

జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్జీటీ)లో జ్యుడీషియల్ సభ్యులుగా నలుగురు హైకోర్టు మాజీ న్యాయమూర్తులను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఇందులో జస్టిస్ కె.పి.పి. జ్యోతీంద్రనాథ్ (కేరళ హైకోర్టు), జస్టిస్ ప్రకాశ్ చంద్ర జైశ్వాల్ (పట్నా హైకోర్టు), జస్టిస్ షియో కుమార్ సింగ్ (అలహాబాద్ హైకోర్టు), జస్టిస్ వినోద్ గోయల్ (దిల్లీ హైకోర్టు) ఉన్నారు.

¤ ఫ్రాన్స్ రాయబారిగా జావెద్ అష్రాఫ్

ఫ్రాన్స్‌లో భారత రాయబారిగా దౌత్యవేత్త జావెద్ అష్రాఫ్ నియమితులయ్యారు. ఆయన 1991 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారిన్ సర్వీసు అధికారి. ఇంతవరకు సింగపూర్‌లో భారత హైకమిషనర్‌గా పనిచేశారు. ఫ్రాన్స్‌లో రాయబారిగా ఉన్న వినయ్ మోహన్ క్వత్రా నేపాల్ రాయబారిగా నియమితులయ్యారు.

¤ బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధర్మాధికారి

బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ ప్రద్యుమ్న ధర్మాధికారికి పదోన్నతి కల్పించాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఏ.బోబ్డే నేతృత్వంలోని జస్టిస్ ఎన్.వి.రమణ, జస్టిస్ అరుణ్ మిశ్ర, జస్టిస్ ఆర్.ఎఫ్.నారిమన్, జస్టిస్ ఆర్.బానుమతిలతో కూడిన ఐదుగురు న్యాయమూర్తుల కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది. జస్టిస్ ధర్మాధికారి ప్రస్తుతం అదే హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు.

¤ ముంబై విశ్వవిద్యాలయం సలహా మండలి ఛైర్మన్‌గా రతన్ టాటా

మహారాష్ట్ర గవర్నర్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ భగత్ సింగ్ కోష్యారి.. పారిశ్రామికవేత్త రతన్ టాటాను ముంబై విశ్వవిద్యాలయం(ఎంయూ) మొదటి సలహా మండలికి ఛైర్మన్‌గా నియమించారు.

» ప్రముఖ అణు శాస్త్రవేత్త అనిల్ కాకోడ్కర్, మహారాష్ట్ర అదనపు చీఫ్ సెక్రటరీ సుజాతా సౌనిక్ సైతం కౌన్సిల్‌లో సభ్యునిగా ఎంపికయ్యారు. ఎంయూ వైస్ ఛాన‌స‌లర్ సుహాస్ ఫడ్నేకర్, ప్రో-వైస్ ఛాన‌స‌లర్ రవీందర్ కులకర్ణి మండలిలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

» విద్యా పరిశోధన, అభివృద్ధి, అడ్మినిస్ట్రేషన్‌లో ఈ మండలి వైస్-ఛాన్సలర్‌కు సలహాలు ఇస్తుంది.

» మహారాష్ట్ర పబ్లిక్ యూనివర్సిటీల చట్టం 2016 లోని నిబంధనల ప్రకారం విశ్వవిద్యాలయంలో సలహా మండలిని ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి.

¤ మాస్టర్ కార్డ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా అజయ్ బంగా

దశాబ్దకాలంగా మాస్టర్‌కార్డ్‌కు సీఈఓ, ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అజయ్ బంగా.. వచ్చే ఏడాది నుంచి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. కొత్త ప్రెసిడెంట్, సీఈఓగా మైఖేల్ మిబాక్‌ను మాస్టర్‌కార్డ్ ప్రకటించింది. ప్రస్తుతం చీఫ్ ప్రోడక్ట్ ఆఫీసర్‌గా మైఖేల్ విధులు నిర్వహిస్తున్నారు.

¤ బ్రిటన్ ఏజీగా భారత సంతతి మహిళ

బ్రిటన్ నూతన అటార్నీ జనరల్ (ఏజీ)గా భారత సంతతి మహిళ సుయెల్లా బ్రేవర్‌మాన్ (39) లండన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయవిద్యను అభ్యసించిన ఆమె... పబ్లిక్ లా, జ్యుడీషియల్ రివ్యూల్లో నిపుణురాలు. చరిత్రాత్మకమైన అటార్నీ జనరల్ పదవిని చేపట్టిన రెండో మహిళగా ఈమె రికార్డు సృష్టించారు. 2015 నుంచి ఎంపీగా ఉన్న సుయెల్లా... బ్రెగ్జిట్ విషయంలో బోరిస్‌కు గట్టి మద్దతుదారుగా నిలిచారు.

¤ ఐఎన్‌వైఏఎస్ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ శర్మ

ఇండియన్ నేషనల్ యంగ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్(ఐఎన్‌వైఏఎస్) అధ్యక్షుడిగా డాక్టర్ చంద్రశేఖర్ శర్మ ఎన్నికయ్యారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లోని కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యుడిగా ప్రస్తుతం ఆయన విధులు నిర్వహిస్తున్నారు. 'కార్బన్' ల్యాబ్ పేరిట సమాజహిత ఆవిష్కరణల దిశగా వీరి బృందం కృషి చేస్తోంది.

¤ చీఫ్ విజిలెన్స్ కమిషనర్‌గా సంజయ్ కొఠారీ

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ వద్ద కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సంజయ్ కొఠారీ కొత్త చీఫ్ విజిలెన్స్ కమిషనర్(సీవీసీ)గా ఫిబ్రవరి 19న నియమితులయ్యారు. ప్రస్తుతం సమాచార కమిషనర్‌గా ఉన్న బిమల్ జుల్కాను ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా ఎంపిక చేశారు. వీరిద్దరిని ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ఉండే ఉన్నత స్థాయి కమిటీ ఎంపిక చేసింది. ఈ ఇరువురూ

విశ్రాంత ఐఏఎస్ అధికారులు. వీరితోపాటు సురేశ్ పటేల్‌ను విజిలెన్స్ కమిషనర్‌గానూ, అనితా పండోవేని సమాచార కమిషనర్‌గానూ ఎంపిక చేశారు.

¤ ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా శ్రీశ్రీనివాసన్

అమెరికాలో కీలకమైన ఫెడరల్ సర్క్యూట్ కోర్టుకు ప్రముఖ భారతీయ అమెరికన్ న్యాయమూర్తి శ్రీశ్రీనివాసన్ (52) నేతృత్వం వహించనున్నారు. భారత్ నుంచే కాకుండా దక్షిణాసియా మూలాలతో ఈ స్థానాన్ని చేరుకున్న తొలి వ్యక్తి ఆయన. అమెరికా అధ్యక్షుడిగా బరాక్ ఒబామా ఉన్నప్పుడు ఆయన పేరును సుప్రీంకోర్టు న్యాయమూర్తి స్థానం కోసం రెండుసార్లు పరిగణనలోకి తీసుకున్నారు. చండీగఢ్‌లో జన్మించిన శ్రీశ్రీనివాసన్ స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుంచి బీఏ, ఎంబీఏ చేశారు. తర్వాత న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. అమెరికా సుప్రీంకోర్టులో పలు కేసులు వాదించారు.

¤ రామమందిర ట్రస్ట్ అధ్యక్షుడిగా నృత్యగోపాల్ దాస్

అయోధ్యలోని రామ మందిర నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ట్రస్టుకు అధ్యక్షుడిగా మహంత్ నృత్యగోపాల్‌దాస్, ప్రధాన కార్యదర్శిగా చంపత్‌రాయి ఫిబ్రవరి 19న ఎన్నికయ్యారు. ప్రధాని మోదీ మాజీ ముఖ్య కార్యదర్శి నృపేంద్ర మిశ్రాను ఆలయ నిర్మాణ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. పుణేకి చెందిన గోవింద్ దేవ్‌గిరిని కోశాధికారిగా నియమించారు.

¤ నాబార్డు ఛైర్మన్‌గా గోవిందరాజులు చింతల

నాబార్డు (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) ఛైర్మన్‌గా తెలుగువారైన గోవింద రాజులు చింతల ఎంపికయ్యారు. ఈయన గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరుకి చెందినవారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ఏజీ బీఎస్సీ పూర్తిచేశారు. తదుపరి దిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐఏఆర్ఐ) నుంచి సీడ్ టెక్నాలజీలో పీజీ పట్టా పుచ్చుకున్నారు. 1985లో నాబార్డులో గ్రేడ్-బి అధికారిగా చేరి, అప్పటి నుంచి వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రస్తుతం డిప్యూటీ ఎండీగా ఉన్నారు.

¤ ఎయిర్ ఇండియా సీఎండీగా రాజీవ్ బన్సాల్

ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాకు సీఎండీగా సీనియర్ ప్రభుత్వ అధికారి రాజీవ్ బన్సాల్‌ను ప్రభుత్వం ఫిబర్‌వరి 13న నియమించింది.

» నాగాలాండ్ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ బన్సాల్ 2017లో మూడు నెలలపాటు ఎయిర్ ఇండియాకు మధ్యంతర సీఎండీగా సేవలందించారు.

# 6.అవార్డులు

¤ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానం

2019 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానోత్సవాన్ని దిల్లీలో నిర్వహించారు. 'శప్తభూమి' చారిత్రక నవలకు తెలుగు రచయిత బండి నారాయణస్వామికి, సంస్కృత భాషలో 'ప్రజ్ఞాచాక్షుషమ్' మహా కావ్యం రాసిన ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్‌లకు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు చంద్రశేఖర కంబారా అవార్డులను, రూ.లక్షచొప్పున నగదు పురస్కారాల్ని అందించారు. ఆంగ్ల విభాగంలో 'యాన్ ఎరా ఆఫ్ డార్క్‌నెస్' గ్రంథానికి కేంద్ర మాజీ మంత్రి శశిథరూర్, అస్సామీ భాషలో 'చాణక్య' చారిత్రక నవలకు అసోం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్లకుమార్ మహంత సతీమణి జయశ్రీ గోస్వామి మహంత తదితరులు అవార్డులు, నగదు పురస్కారాల్ని అందుకున్నారు.

¤ పి.సత్యవతికి సాహిత్య అకాడమీ అవార్డు

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి పోచిరాజు సత్యవతికి కేంద్ర సాహిత్య అకాడమీ 2019 అనువాద అవార్డు దక్కింది. ఎ.రేవతి రచించిన ''ద ట్రూత్ ఎబౌట్ మి: ఏ హిజ్రా లైఫ్ స్టోరీ''ని సత్యవతి 'ఓ హిజ్రా ఆత్మకథ'గా తెలుగులోకి అనువదించారు. ఈ అనువాదానికే ఆమెకు సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం దక్కింది. ఈమెకు రూ.50వేల నగదు, తామ్రపత్రం అందిస్తారు.

¤ ఇండియన్ ఫార్మా అవార్డులు

హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎంఎస్ లైఫ్‌సైన్సెస్, లారస్ ల్యాబ్స్‌కు ఇండియన్ ఫార్మా అవార్డులు లభించాయి. ఎస్ఎంఎస్ లైఫ్ సైన్సెస్‌కు 'ఇండియన్ ఫార్మా బల్క్ డ్రగ్ కంపెనీ ఆఫ్ ద ఇయర్' అవార్డు రాగా, లారస్ ల్యాబ్స్ 'ఇండియన్ ఫార్మా ఇన్నోవేషన్ ఆఫ్ ద ఇయర్' అవార్డు గెలుచుకుంది.

¤ బాసర ఆర్జీయూకేటీకీ బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు

వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ అవార్డు-2020లో బాసర ఆర్జీయూకేటీకి బెస్ట్ ఇన్నోవేషన్ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 22న జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేశారు. మెరుగైన విద్యా ప్రమాణాలు కలిగిన 95 కళాశాలలు ఇందులో పాల్గొన్నాయి. రాజస్థాన్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి శుచిశర్మ, అన్నపూర్ణ కాలేజ్ మీడియా అండ్ ఫిల్మ్ డైరెక్టర్ అక్కినేని అమల చేతుల మీదుగా ఉపకులపతి అశోక్ పురస్కారాన్ని అందుకొన్నారు.

¤ ఎన్ఎండీసీ సీఎండీకి 'బిజినెస్ లీడర్‌షిప్' అవార్డు

ఎన్ఎండీసీ సీఎండీ ఎన్.బైజేంద్ర కుమార్‌కు 'బిజినెస్ లీడర్‌షిప్ అవార్డు 2020' లభించింది. దిల్లీలో జరిగిన 7వ పీఎస్‌యూ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

» ప్రభుత్వ రంగ సంస్థలకు సరైన మార్గదర్శకత్వాన్ని అందించి వాటి సంస్థాగత విలువను పెంపొందించడంతో పాటు వాటావార్లకు లాభాలు తెచ్చిపెట్టేందుకు కృషి చేసిన వారికి ఏటా ఈ అవార్డులు ఇస్తున్నారు.

SmartPrep.in

# ౭.వార్తల్లో వ్యక్తులు

¤ ఇండియన్ ఐడల్ విజేతగా సన్నీ హిందూస్థానీ

ఇండియన్ ఐడల్-11 విజేతగా పంజాబ్‌కు చెందిన సన్నీ హిందూస్థానీ అవార్డును సొంతం చేసుకున్నారు. హిందీలో ప్రసారమయ్యే ఈ రియాల్టీ షో గ్రాండ్ ఫినాలే ముంబయిలో జరిగింది. సన్నీకి 'ఇండియన్ ఐడల్-11' ట్రోఫీతోపాటు రూ.25 లక్షల చెక్కు, ఓ కారును బహుమతిగా అందుకున్నారు.

SmartPrep.in

## 8.వార్తల్లో ప్రదేశాలు

¤ లద్దాఖ్‌లో మొదటి ఖేలో ఇండియా వింటర్ గేమ్స్

దేశంలో మొదటిసారి కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లోని లేహ్‌లో ఖేలో ఇండియా వింటర్ గేమ్స్‌ను యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.

» దేశంలో క్రీడలను ప్రోత్సహించడంతో పాటు యువత ఆటలపై దృష్టి సారించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రిజిజు తెలిపారు.

» ఓపెన్ ఐస్ హాకీ ఛాంపియన్‌షిప్, ఫిగర్ స్కేటింగ్, స్పీడ్ స్కేటింగ్ పోటీలు ఇక్కడ జరుగుతాయి. 1,700 మంది అథ్లెట్లు ఇందులో పాల్గొంటారు.

SmartPrep.in

# ౨. సదస్సులు - సమావేశాలు

¤ బయోఆసియా సదస్సు

హైదరాబాద్‌లో ఫిబరవరి 17 నుంచి 19 వరకు బయోఆసియా సదస్సును నిరవహించారు. దీనిలో 50కి పైగా దేశాల నుంచి 1800కి పైగా పరతినిధలు పాల్గొన్నారు.

SmartPrep.in

# 10.క్రీడలు

¤ బ్యాడ్మింటన్ కోచ్‌గా శాంటొసొ

ఇండోనేసియా కోచ్ ఆగస్ శాంటొసొ భారత బ్యాడ్మింటన్ కోచ్‌గా నియమితులయ్యారు. టోక్యో ఒలింపిక్స్ సన్నాహాల నేపథ్యంలో పి.వి.సింధుతో సహా భారత సింగిల్స్ క్రీడాకారులకు ఈయన కోచ్‌గా వ్యవహరించనున్నాడు.

¤ సన్ యాంగ్‌పై ఎనిమిదేళ్ల నిషేధం

చైనా స్విమ్మర్ సన్ యాంగ్‌పై క్రీడా ఆర్బిట్రేషన్ కోర్టు (కాస్) ఎనిమిదేళ్ల నిషేధాన్ని విధించింది. ఇది వరకే ఒకసారి డోపింగ్ నిషేధానికి గురైన అతడు.. రెండోసారి నేరం చేసినందుకు కాష్ అతడికి గరిష్ఠంగా ఎనిమిదేళ్ల నిషేధాన్ని విధించింది.

» ఒలింపిక్స్‌లో మూడు స్వర్ణాలు సహా ఆరు పతకాలు గెలిచిన సన్.. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 11 పసిడి పతకాలు సహా 16 పతకాలు గెలుచుకున్నాడు.

¤ షరపోవా టెన్నిస్‌కు వీడ్కోలు

అయిదు సార్లు గ్రాండ్‌స్లామ్ విజేత మారియా షరపోవా టెన్నిస్‌కు వీడ్కోలు పలికింది. ఆమె రష్యాలో పుట్టినప్పటికీ టెన్నిస్ జీవితం అమెరికాలోనే సాగింది. టోర్నీల్లో రష్యా తరపున ప్రాతినిథ్యం వహించిన తనకు అమెరికా పౌరసత్వం కూడా ఉంది.

» 13 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ జూనియర్ టెన్నిస్ టోర్నీలో విజేతగా నిలిచింది. పదిహేనేళ్ల వయసులో తొలి డబ్ల్యూటీఏ టోర్నీ ఆడింది. వరుసగా రెండు సార్లు టైటిల్ గెలచిన సెరెనాను 2004 వింబుల్డన్ ఫైనల్లో ఓడించిన 17 ఏళ్ల షరపోవా సంచలనం నమోదుచేసింది.

» 2016లో డోపింగ్ కారణంగా 15 నెలల పాటు నిషేధానికి గురైంది. నిషేధం తర్వాత తిరిగి కోర్టులో అడుగుపెట్టి డబ్ల్యూటీఏ టైటిల్ గెలుచుకుంది.

షరపోవా గెలిచిన గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల సంఖ్య.

ఆస్ట్రేలియన్ ఓపెన్ (2008), ఫ్రెంచ్ ఓపెన్ (2012, 2014), వింబుల్డన్ (2004), యుఎస్ ఓపెన్ (2006)లలో ఆమె నెగ్గింది.

¤ జితేందర్‌కు రజతం

ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో జితేందర్ కుమార్ (74 కేజీలు) రజతం సొంతం చేసుకున్నాడు. ఫిబ్రవరి 23న జరిగిన ఫైనల్లో జితేందర్ 1-3 తేడాతో డిఫెండింగ్ ఛాంపియన్ కైసనోవ్ (కజకిస్థాన్) చేతిలో ఓడాడు. మరోవైపు దీపక్ పునియా (86 కేజీలు), రాహుల్ అవారె (61 కేజీలు) కాంస్యాలు నెగ్గారు.

¤ ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌ను ప్రారంభించిన మోదీ

ఒడిశాలోని కటక్ వేదికగా జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్ 2020ను ప్రధాని నరేంద్ర మోదీ దిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.

» దేశవ్యాప్తంగా 159 వర్సిటీల నుంచి 3,400 మందికి పైగా అథ్లెట్లు 17 క్రీడాంశాల్లో పోటీపడుతున్నారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, ఫెన్సింగ్, స్విమ్మింగ్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, టెన్నిస్, రగ్బీ, కబడ్డీ క్రీడలు ఇందులో ఉన్నాయి.

¤ సామికి నిషాన్ ఎ హైదర్

వెస్టిండీస్ మాజీ కెప్టెన్ డారెన్ సామికి పాకిస్థాన్ గౌరవ పౌరసత్వంతో పాటు అత్యున్నత పౌర పురస్కారం ''నిషాన్ ఎ హైదర్''ను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ అయిదో సీజన్‌లో పెషావర్ జాల్మి జట్టుకు సామి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

¤ రాస్ టేలర్ రికార్డు

క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలోనూ 100 మ్యాచ్‌లు ఆడిన తొలి క్రికెటర్‌గా న్యూజిలాండ్ బ్యాట్స్‌మన్ రాస్ టేలర్ రికార్డులకెక్కాడు. భారత్‌తో ఫిబ్రవరి 21న ఆరంభమైన తొలి టెస్టు.. కెరీర్‌లో అతడికి 100వ మ్యాచ్.

» టేలర్ ఇప్పటివరకు 100 టీ20 మ్యాచ్‌లు, 231 వన్డేలు ఆడాడు. 35 ఏళ్ల టేలర్ టెస్టులు(7174), వన్డే(8570)ల్లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ఉన్నాడు. టేలర్ 2007లో టెస్టు అరంగేట్రం చేశాడు.

¤ సాక్షికి రజతం

ఆసియా రెజ్లింగ్‌లో స్టార్ రెజ్లర్ సాక్షి మలిక్ రజతం సాధించింది. మహిళల ఫ్రీస్టయిల్ 65 కేజీల ఫైనల్లో ఆమె 0-2తో నవోమి రుకె (జపాన్) చేతిలో ఓడింది.

» మరో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ కాంస్యం గెలుచుకుంది. అన్షు (57 కేజీలు) కూడా కాంస్యం నెగ్గింది. సెమీస్‌లో ఓడిన ఆమె రెపిచేజ్ పోరులో 4-1తో సెవారా (ఉజ్బెకిస్థాన్)పై విజయం సాధించింది.

# 11.మరణాలు

¤ ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ శెట్టర్ కన్నుమూత

ప్రముఖ చరిత్రకారుడు, పరిశోధకుడు డాక్టర్ ఎస్.శెట్టర్ (85) కన్నుమూశారు. చరిత్ర, కళలు, పురావస్తు తవ్వకాలు, పర్యాటకం, గ్రాంథిక భాషాంశాలపై 27కు పైగా పరిశోధన గ్రంథాలను రాశారు.

» 1978-1995 మధ్య కాలంలో భారతీయ కళా చరిత్ర సంస్థకు సంచాలకులుగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. దిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసర్చ్ అధ్యక్షునిగా, బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌లో ఆచార్యులుగా సేవలందించారు.

» భారతీయ, కర్ణాటక చరిత్ర అనుసంధాన పరిషత్‌లకు అధ్యక్షులుగా వ్యవహరించారు. కర్ణాటక రాజ్యోత్సవ, కుంద, కేంద్ర సాహిత్య అకాడమి, భాషా సమ్మాన్, మాస్తి, రన్న, 2016 ప్రాచీక కన్నడ వాఙ్మయ పురస్కారాలను అందుకున్నారు.

¤ బల్బీర్ సింగ్ కన్నుమూత

భారత హాకీ మాజీ ఆటగాడు బల్బీర్ సింగ్ కుల్లర్ గుండెపోటుతో మృతి చెందారు. 1968 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత జట్టులో సభ్యుడైన కుల్లర్.. గతంలో జాతీయ జట్టు సెలెక్టర్‌గానూ పనిచేశారు.

¤ స్వాతంత్ర్య సమరయోధుడు సుధాకర్ చతుర్వేది ఇకలేరు

స్వాతంత్ర్య సమరయోధుడు సుధాకర్ చతుర్వేది(122) బెంగళురులో కన్నుమూశారు. 1919 జలియన్ వాలాబాగ్ హత్యాకాండ సమయంలో ఆయన అక్కడే ఉన్నారు. ఆ నరమేధంలో అమరులైన వారికి గాంధీజీ ఆదేశాల మేరకు చతుర్వేది వేదోక్తంగా అంతిమసంస్కారాలు నిర్వహించారు.

» మహాత్మాగాంధీకి స్టెనోగ్రాఫర్‌గా చతుర్వేది పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయన 13 ఏళ్ల పాటు జైలు జీవితం గడిపారు.

» ఈయన 1897లో బెంగళూరులో జన్మించారు.

¤ ముబారక్ కన్నుమూత

ఈజిప్టు మాజీ అధ్యక్షుడు హోస్నీ ముబారక్ (91) కన్నుమూశారు. ఈయన 1981 నుంచి 2011 వరకు ఈజిప్టు అధ్యక్షుడిగా ఉన్నారు.

¤ ప్రపంచ కురు వృద్ధుడు ఇక లేరు

ప్రపంచంలోనే అత్యంత వృద్ధుడిగా గిన్నీస్ వరల్డ్ రికార్డుల్లోకెక్కిన జపాన్‌కు చెందిన చిటెట్సు వటనాబె(112) ఫిబరవరి 23న మరణించారు. ఈయన 1907లో ఉత్తర జపాన్‌లోని నీగటాలో జన్మించాడు.

¤ కేసీపీ గ్రూపు అధినేత వీఎల్ దత్ కన్నుమూత

కేసీపీ గ్రూపు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ వీఎల్ దత్ (82) గుండె పోటు కారణంగా ఫిబరవరి 18న చెన్నైలో కన్నుమూశారు.

» 1937 డిసెంబర్ 27న జన్మించిన వెలగపూడి లక్ష్మణదత్ (వీఎల్‌దత్) లండన్‌లోని బిజినెస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నత విద్యనభ్యసించారు. కేసీపీ గ్రూపు సిమెంట్, చక్కెర తదితర రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. వీఎల్ దత్ 1991-92 వరకు ఫిక్కీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు.

¤ బ్రౌజర్ పదం సృష్టికర్త ఇక లేరు

కట్, కాపీ, పేస్ట్ సృష్టికర్త లారీ టెస్లర్ ఫిబరవరి 17న మరణించారు. ఆయన వయసు 74 ఏళ్లు. 1970లో జిరాక్స్ పాలో ఆల్టో రీసెర్చ్ సెంటర్ (పీఏఆర్‌సీ)లో పనిచేస్తున్న సమయంలో ఆయన కట్, కాపీ, పేస్ట్‌ను అభివృద్ధి చేశారు. అంతేకాకుండా ఈ రోజుల్లో మనం వాడుకలో ఉపయోగిస్తున్న బ్రౌజర్ అనే పదాన్ని కూడా 1976లో టెస్లర్ సూచించారు. 1945లో న్యూయార్క్‌లో జన్మించిన లారీ టెస్లర్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో కంప్యూటర్ విద్యను అభ్యసించారు.

# 12.సైన్స్ అండ్ టెక్నాలజీ

¤ విశ్వంలో మరో భారీ విస్ఫోటం

విశ్వంలో అత్యంత భారీ పేలుడును ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ విశ్వం పుట్టుకకు కారణమైన బిగ్ బ్యాంగ్ తర్వాత వెలుగు చూసిన విస్ఫోటాల్లో ఇదే పెద్దది. భారత్‌కు చెందిన జయంట్ మీటర్‌వేవ్ రేడియో టెలిస్కోపు (జీఎంఆర్‌టీ) సహా పలు ఎక్స్‌రే, రేడియో టెలిస్కోపులు దీన్ని పసిగట్టాయి.

» మనకు 39 కోట్ల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఒఫియుకస్ నక్షత్ర సమూహంలోని భారీ కృష్ణబిలంలో ఇది చోటుచేసుకుంది. గతంలో ఎంఎస్ 0735+74 అనే గెలాక్సీ సమూహంలో ఇలాంటి విస్ఫోటం వెలుగు చూసింది. అయితే దానికన్నా ఐదు రెట్లు ఎక్కువ శక్తిని తాజాగా పేలుడు విడుదల చేసింది. దీని తీవ్రతకు సదరు కృష్ణబిలం చుట్టూ ఉన్న ప్లాస్మా పొరలో భారీ రంధ్రం ఏర్పడింది.

¤ సౌర కుటుంబం వెలుపల కొత్తగా 17 గ్రహాలు

సౌర కుటుంబం వెలుపల కొత్తగా 17 గ్రహాలను ఖగోళ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. కెప్లర్ టెలిస్కోపు గతంలో సేకరించిన డేటాను లోతుగా విశ్లేషించినప్పుడు ఇవి కనిపించాయి. తాజాగా వెలుగు చూసిన గ్రహాల్లో కేఐసీ-7340288బీ.. మనకు వెయ్యి కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇది భూమి కన్నా ఒకటిన్నర రెట్లు పెద్దగా ఉంది.

» మాతృ తార నుంచి నిర్దిష్ట దూరంలో ఉండటం వల్ల ఆ గ్రహంపై సమశీతోష్ణ పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు వివరించారు. అందువల్ల ఆ గ్రహంపై జీవుల మనుగడకు వీలుంటుందని చెప్పారు. అక్కడ ఒక సంవత్సరం నిడివి 142 రోజులు ఉంటుందన్నారు. భూమితో పోలిస్తే మూడో వంతు మేర కాంతిని ఆ గ్రహం అందుకుంటోందని వివరించారు.

¤ చందమామ పక్కన మరో మామ

చందమామ పక్కన మన కంటికి కనిపించని మినీ కారు పరిమాణంలో ఉన్న చిన్న చంద్రుడు వెలిసినట్లు పరిశోధకులు తెలిపారు. ఇది 6-11 అడుగుల వెడల్పు ఉండొచ్చని వివరించారు. కేటలీనా స్కై సర్వే సాయంతో క్యాక్పర్ వెయిర్జ్‌చోస్, టెడ్డీ ప్ర్యుయిన్‌లు దీన్ని కనుగొన్నారు. ఈ మినీ చందమామకు '2020 సీడీ3' అని పేరు పెట్టారు.

¤ ప్లాస్టిక్ నుంచి పెట్రోల్, డీజిల్

ప్లాస్టిక్ వ్యర్థాలతో పెట్రోల్, డీజిల్ తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దేహ్రాదూన్‌లోని ఐఐపీ (భారత పెట్రోలియం సంస్థ) అభివృద్ధి చేసింది. రోజుకు టన్ను ప్లాస్టిక్ నుంచి ఇంధనం ఉత్పత్తి చేసే ప్లాంటును సిద్ధం చేసినట్లు ఆ సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త

నాగభట్ల విశ్వనాథం తెలిపారు. ఒక కిలో ప్లాస్టిక్ నుంచి 800 మిల్లీలీటర్ల పెట్రోలు లేదా 750 మిల్లీలీటర్ల డీజిల్ ఉత్పత్తి అవుతాయన్నారు.

SmartPrep.in